
రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

# అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**● ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 2 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఘనిపల్లి గ్రామంలో మన ఊరు– మన ప్రభుత్వం– మన పథకాలు కార్యక్రమంలో భాగంగా రూ.80 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు, తాగునీటితో పాటు రైతు సంక్షేమం కోసం రైతు బీమా, రైతు బంధు, ధాన్యానికి మద్దతు ధర అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం పల్లె దవాఖానలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచ్ అంజిరెడ్డి, నాయకులు ముచ్చర్ల ఏడుకొండల్, రంగారెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. రూ. 2.72 కోట్లలో గుడిపల్లి –సూరేపల్లి రోడ్డు, రూ.1.20 కోట్లతో వద్దిపట్ల–గడ్డమీది తండా రోడ్డు, రూ. 1.64 కోట్లతో రంగారెడ్డిగూడెం – కోదండాపురం రోడ్డు, రూ. 8.77 కోట్లతో ఘనపురం స్టేజీ నుంచి మొసంగి వరకు బీటీ రెన్యూవల్, రూ. 1.60 కేశనంనేనిపల్లి నుంచి గుడిపల్లి వరకు రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

త్రిపురారం, అక్టోబర్ 2 : మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సైదిరెడ్డి, సురేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రాంబాబు, క్రాంతి, నాగేందర్, వెంకటేశ్, చంద్రు, ముని, సైదా, రామచంద్రు, రాంబాబు, జాను, రమేశ్, ప్రకాశ్, రమేశ్, వస్రం, కిశోర్, శ్రీహరి, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# ఇంటింటికీ సంక్షేమ పథకాలే ధ్యేయం

**● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

మిర్యాలగూడ, అక్టోబర్ 2 : రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. జీఓ నం.58 కింద మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన 460 మంది పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇండ్ల పట్టాలను సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఏఆర్‌సీ గార్డెన్‌లో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేయడంతో పాటు మానిఫెస్టోలో లేని అనేక పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు పత్తిపాటి నవాబ్, బాసాని గిరి, పులి జగదీశ్, బంటు రమేశ్, పశ్య శ్రీనివాస్‌రెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఐల వెంకన్న, బొడ్డు నందకిశోర్‌యాదవ్, బల్లెం అయోధ్య, సాధినేని శ్రీనివాస్, వడ్డెపల్లి శ్రీనివాస్, గౌటే కనకయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### గురుకులాల్లో నాణ్యమైన విద్య

మిర్యాలగూడ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం శ్రీనివాస్‌నగర్ బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బీసీ గురుకులాల బాలికల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. బాలికలు సమగ్రాభివృద్ధి సాధించేలా వారిని అన్ని రంగాల్లో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించే విషయాన్ని సీఎం కేసీఆర్‌కు నివేదించానని, అందుకు సీఎం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ ఎం.షకీన, ఎంఈఓ మాలోతు బాలాజీ నాయక్, ప్రిన్సిపాల్ కొండకింది నర్సింహరెడ్డి, సర్పంచ్ బి. వెంకటరమణాచౌదరి, పాల్గొన్నారు.


గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## బీఆర్‌ఎస్‌లో వంద మంది చేరిక

మిర్యాలగూడ : వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల వెంకట్‌రెడ్డితోపాటు 100 మంది కాంగ్రెస్, సీపీఎంకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అనిరెడ్డి నాగలక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బుగ్గబావిగూడెం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.11.84కోట్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వారిలో చిలుముల వసంత్‌రెడ్డి, గుండ్ల సతీశ్, కడారి సతీశ్, మాచనబోయిన రమేశ్, రామలింగం, సోములు, కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు ఇరుగు వెంకటయ్య, పుట్ట గురవయ్య, మాలి శంకర్‌రెడ్డి, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, అలుగుబెల్లి పుల్లారావు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, పుట్ట కరుణాకర్, ఇసరం కరుణాకర్, కంచర్ల సాయి, వెంకన్న పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఐటీ విధానంపై అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్

నల్లగొండ, అక్టోబర్ 14: సాధారణ ఎన్నికల నిర్వహణలో ఐటీ విధానంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ అదికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆర్వోలు, ఏఆర్వోలు, కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డాటా ఎంట్రీ విధానంలో ఎక్కడా తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఒకటికి రెండు సార్లు ఆర్వోలు చెక్ చేసుకోవాలని వాటిపై అవగాహన పెంపొందించుకొని ఆపరేటర్లతో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం ద్వారా సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్

## నేడు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పర్యటన

చందంపేట, అక్టోబర్ 2 : చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మంగళవారం పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బండమీదితండా, వెంకట్‌నాయక్‌తండా, చెంచు కాలనీ, యాపలపాయతండా, రేకులగడ్డ, కాకనూరితండా, బుడ్డోనితండా, నల్లచెలమూల, చిత్రియాల, పెద్దమూల, కాట్రావత్‌తండా, గాగిళ్లాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మిర్యాలగూడ జిల్లా సాధన కోసం నిరసన దీక్ష

మిర్యాలగూడటౌన్, అక్టోబర్ 2: మిర్యాలగూడ జిల్లా సాధన కోసం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. సోమవారం దీక్షలను రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, సంతోశ్‌రెడ్డి ప్రారంభించారు. పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాలోతు దశరథ నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేశ్, నాయకులు చేగొండి మురళియాదవ్, బంటు కవిత, రమేశ్, జయరాజు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎంపీపీ జయమ్మ

## బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**● ఎంపీపీ జయమ్మ**

నిడమనూరు, అక్టోబర్ 2 : బలహీనవర్గాల అభ్యున్నతే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నిడమనూరు ఎంపీపీ బొల్లం జయమ్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం బీసీలకకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్ష ఆర్థిక సాయాన్ని ఆమె లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బలహీనవర్గాలకు చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు బొల్లం రవియాదవ్, మండల నాయకుడు బొల్లం సైదులు, ముప్పారం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆదిమల్ల భాస్కర్ పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న సర్పంచ్, ఉత్సవ కమిటీ సభ్యులు

## అంబేద్కర్ కాలనీలో మహాన్నదానం

త్రిపురారం, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో వినాయక మండపం వద్ద సోమవారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జంగిలి శ్రీనివాస్, చిలుముల శ్రీనివాస్, పడిశెల శేఖర్, ఏడుకొండలు, నాగరాజు, శివసోమయ్య పాల్గొన్నారు.